విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 28, ఫిబ్రవరి 2025

పోటీలను ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం మహానంది పుణ్యక్షేత్రం నందు నిర్వహించిన అఖిలభారత ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన పోటీలను గురువారం రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఎద్దుల పోటీలు కేవలం సంప్రదాయ క్రీడ మాత్రమే కాకుండా, రైతులకు, పశు సంవర్థక రంగానికి మద్దతునందించే గొప్ప కార్యక్రమని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడంతో పాటు,ఈ పోటీలు వ్యవసాయాన్ని, ఆరోగ్యవంతమైన పశుపోషణను, రైతుల ఆసక్తిని పెంపొందించేందుకు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు కొట్టాల శివ నాగిరెడ్డి, ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు బన్నూరు రామలింగారెడ్డి, అడ్వకేట్ మిట్నాల రాజేశ్వర్ రెడ్డి, కొట్టాల రాజేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, రైతులు ఉత్సాహంగా ఎద్దుల పందాలను తిలకించారు.

సొంత నిధులు వెచ్చించిన మంత్రికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర - బనగానపల్లె : దద్దనాల చెరువుకు నీరు నింపేందుకు నిర్మించిన జుర్రెరు ఎత్తిపోతల పథకానికి సంబంధించిన 4మోటార్ల మరమ్మత్తులకు సొంత నిధులు రూ.25 లక్షల రూ.75వేలు ఖర్చు చేసి నీరు విడుదల చేయడాని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున స్వాగతిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు పేర్కొన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ 2018వ సంవత్సరంలో పడమటి పల్లెలకు సాగు త్రాగు నీరు అందించేందుకు 21 కోట్ల రూపాయలతో జుర్రెలు ఎత్తిపోతల పథకాన్ని టిడిపి ప్రభుత్వంలో అప్పటి స్థానిక శాసనసభ్యుడు బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని ఈ దద్దనాల చెరువు ద్వారా 1514 ఎకరాలకు సాగునీరు బనగానపల్లి పట్టణానికి 10 గ్రామాలకు భూగర్భ జలాలు పెరిగేందుకు ఉపయోగపడుతుందని ఇంత ప్రాముఖ్యం ఉన్న జుర్రెరు ఎత్తిపోతల పథకాన్ని గత ప్రభుత్వంలో కక్షపూరితంగా నిలుపుదల చేయటాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నట్లు తెలిపారు. రైతంగానికి ఉపయోగపడే కార్యక్రమాలు పార్టీలకు అతీతంగా స్వాగతించాలన్నారు. రాబోయే వేసవి కాలంలో దద్దనాల చెరువులో నీరు ఉండడం ద్వారా ఎంతో ఉపయోగం ఉందన్నారు. నంద్యాలకు కేవలం 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న అలుగునూర్ రిజ ర్వాయర్‌కు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించేందుకు జిల్లాకు చెందిన రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, న్యాయశాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ కృషి చేయాలన్నారు. దీని ద్వారా గడివేముల మిడుతూరు మండలాలకు సాగునీరు లభించడమే కాక నందికొట్కూరు పట్టణానికి త్రాగునీరు లభిస్తుందన్నారు. రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చెయ్యాలని కృష్ణ బోర్డు కర్నూల్ లో ఏర్పాటు చేయాలని కోరారు.

పలు అర్జీలను స్వీకరించిన మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె : ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు ,భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు. బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించడంతో పాటు కొన్ని సమస్యలకు పరిష్కారం చూపడం జరిగింది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా

ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నియామకం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా టంబా జమాల్ రాజును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పేర్కొన్నారు. శిరివెళ్ల మేజర్ పంచాయతీ గ్రామంలోని 1 వ వార్డుకు చెందిన జమాల్ రాజ హెల్పింగ్ హ్యాండ్ సోసైటీ అధ్యక్షులుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో సుపరిచితిడుగా ఉన్నారు. శిరివెళ్ళ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నియమితులయిన సందర్భంగా 1 వ వార్డులో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టంబ జమాల్ రాజా మాట్లాడుతూ పార్టీ ఆశయాలను పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి తోడ్పతానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా ఎన్నిక చేసిన ఏపీ పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

రాంకో ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని మీర్జాపురం గ్రామంలో రాంకో సిమెంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆదేశాల మేరకు క్షయ వ్యాధి నిర్మూలన ప్రచారంలో భాగంగా రాంకో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ శశిధర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరానికి విచ్చేసిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.178 మందికి వైద్య సేవలు అందించి రెండు నెలలకు సరిపడా మందులను అందించారు. ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను రోగులకు సూచించారు. వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వద్దని ఇలాంటి ఆరోగ్య సమస్య తలెత్తిన వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని తెలిపారు. కార్యక్రమంలో మెన్స్ జిఎం అజ్మల్ అహ్మద్, మెన్స్ డిఎం జియాలజీ నాయుడు, నరేష్, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

రేపటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - బేతంచెర్ల : మార్చి ఒకటవ తేదీ నుంచి జరగబోయే ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలకు ఏపీ మోడల్ స్కూల్ ,గోరుమాను కొండ జూనియర్ కాలేజ్ నందు సెంటర్ కలిగి పరీక్ష రాయబోయే విద్యార్థులను ఉద్దేశించి పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ టి.మరియ దాస్, డిపార్టుమెంటల్ ఆఫీసర్ రాజా దిలీప్ కుమార్ లు పరీక్ష నియమాలను తెలిపారు.ఉదయం 8:30 నిమిషాల లోపల పరీక్షా కేంద్రానికి చేరుకోవలెనని, ప్రతిరోజు ఉదయం 9:00 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుంది.9:00 గంటల తర్వాత ఒక్కనిమిషం అలస్యమయినా అనుమతించరు.కాబట్టి దూరప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రానికి చేరుకునే విద్యార్థులు మీ మీ వాహన సౌకర్యాల ద్వారా గానీ,ఆర్టీసీ బస్సు ద్వారా గానీ సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని,బేతంచెర్ల,కర్నూలు రహదారి నిర్మాణంలో ఉండడం వలన విద్యార్థులకు ఆలస్యం అయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ విషయాన్ని గమనించి, త్వరగా పరీక్ష కేంద్రానికి చేరుకునే ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ పరీక్ష ఏర్పాట్లను మండల విద్యాధికారి జి.సోమ శేఖర్,అధికారులకు సూచనలు, సలహాలు చేశారు.

తంగడంచ గ్రామంలో పోలం పిలుస్తుంది

విశాలాంధ్ర- జుపాడుబంగ్లా: మండలంలోని తంగడంచ గ్రామంలో వ్యవసాయ అధికారి క్రిష్ణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఏవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ యంత్రీకరణలో బాగంగా డ్రోన్ యొక్క ప్రాముఖ్యత, అన్ని పంటలకుపైన పిచ్చారి చేసుకోవడానికి అనుకులంగా ఉంటుందని ఆయన రైతులకు తెలియజెశారు. తక్కువ సమయం లో ఎక్కువ పొలంకి పిచికారి చేసుకోవడానికీ ఉపయోగపడ్తుంది, పిచికారి చేసినప్పుడు మందు పంట మీద కరెక్ట్‌గా తగిన మోతాదులో పడుతోంది అని రైతులకు ఆయన తెలియజేశారు. వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు పొలం రిజిస్ట్రేషన్ చేయించుకొని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు సబ్సిడీలు పొందగలరని ఆయన తెలిపారు. పొలం రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి రైతులు వారి యొక్కఆధార్ కార్డు ,1బి తీసుకొని ఆయా గ్రామాలలో రైతులకు సంబంధంచిన రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు తెలిపారు. రైతులు రబీ ఇ క్రాప్ బుకింగ్ మరియు ఇకై వై సి మార్చి 3వ తారీకు వరకు ఉన్నదికావున రైతులు త్వరగా ఈ కేవైసీ చేసుకోవాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శేఖర్, విఏ ఏఓ వెంకటేష్, ఎంపీ ఏఈఓ మౌనిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని మద్దూరు, పెద్దబోధనం గ్రామాల మధ్య కాశినాయన ఆశ్రమ సమీపంలో జాతీయ రహదారిపై నడుచుకుంటూ వెలుతున్న మహిళను గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో మహిళ తీవ్రంగా గాయపడింది. ఏఎస్సై నబీరసూల్ తెలిపిన వివరాల 'మేరకు మండలంలోని మద్దూరు గ్రామానికి చెందిన నసీమూన్ పెద్దబోధనం సమీపంలోని కాశినాయనా ఆశ్రమం నుంచి స్వగ్రామానికి జాతీయ రహదారిపై నడుచుకుంటూ వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొందన్నారు. వెంటనే మహిళను చాగలమర్రి కేరళ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. మెరుగైన వైద్య సేవలకై నంద్యాలకు తరలించారు.

చంద్రశేఖర్ ఆజాద్ ఆశయాలను సాధిద్దాం

ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు

విశాలాంధ్ర-డోన్ : చంద్రశేఖర్ ఆజాద్ ఆశయాలను సాధిద్దాం.. ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు అన్నారు. గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు 'చంద్రశేఖర్ ఆజాద్' 94వ వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణంలోని నక్కి రామన్న భవన్ నందు చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఏఐవైఎఫ్ ,ఏఐఎస్ఎఫ్ నాయకులు నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్ వారు మాట్లాడుతూ "చంద్రశేఖర్ ఆజాద్ 1906 జూలై నెల మధ్యప్రదేశ్ బ్రాహ్మణ కుటుంబంలో ఆయన జన్మించారన్నారు. 'నా దేశానికి దేశ స్వాతంత్ర్యం అనేది రావాలంటే ఉద్యమమే నాంది' అని నమ్మి గాంధీజీ చేసిన పోరాటాలలో పాల్గొని ఆ ఉద్యమం గాంధీజీ విరమించుకుంటే దాన్ని జీర్ణించుకోలేక ఈ దేశంలో

యువతను అందర్నీ ఒక తాటిపై తీసుకురావాలనే ఉద్దేశ్యంతో స్వాతంత్ర్య ఉద్యమకారులను తయారు చేయడంలో ఒక మిషన్ లాగా చంద్రశేఖర్ ఆజాద్ పనిచేశారన్నారు.విద్యార్థులను, యువకులను చైతన్యం చేసుకుంటూ స్వాతంత్ర్య ఉద్యమం వైపు తీసుకొని వచ్చి, స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపారని, 15 సంవత్సరాల వయసులోనే స్వతంత్ర ఉద్యమంలో అరెస్ట అయి కోర్టు లో నా పేరు ఆజాద్, నా తండ్రి పేరు స్వతంత్రం, నా ఇల్లు జైలు అని సమాధానం ఇచ్చాడాన్నారు.ఇంత చిన్న వయసుగల బాలుడు ఈ విధంగా మాట్లాడుతున్నారని అప్పుడు బ్రిటీషర్లు ఆయన చూసి ఆశ్చర్యపోయారని,చివరి క్షణంలో ఒక పార్క్ లో స్వతంత్ర ఉద్యమం వైపు ఏ విధంగా తీసుకోవాలని ఉద్యమకారణ చేసుకున్న సమయంలో వెన్నుపోటు ద్వారా బ్రిటిష్ పోలీసుల సమాచారం తెలుసుకొని, ఆయనను చుట్టుముట్టితే తను పోలీస్ లకు దొరికి తే చిత్రహింసలు పెట్టి సోదర స్వతంత్ర ఉద్యమకారులను సమాచారం తెలుసుకుంటారని ఒక ఉద్దేశంతోనే తన గన్నుతో తానే కాల్చుకొని చనిపోయిన మహావీరుడు చంద్రశేఖర్ ఆజాద్ అని వారన్నారు. కావున ఇలాంటి గొప్ప నాయకులు జీవితాలని నేటి యువత ఆదర్శం తీసుకోవాలని, నేటి విద్యార్థులకు పాఠ్యాంశంలో వారి యొక్క జీవిత చరిత్రలను ముఖ్యమైన ఘటనలను బోధించాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పులి శేఖర్ గారు, మండల అధ్యక్షకార్యదర్శులు శశిధర్ రెడ్డి , మనోజు,మండల ఉపాధ్యక్షులు అస్లాం, మహేష్ , మండల నాయకులు సూరి, ధనుష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దాడులను అరికట్టాలి

విశాలాంధ్ర-డోన్ : న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని భారత న్యాయవాదుల సంఘం డిమాండ్ చేశారు. గురువారం డోన్ కోర్టు ఆవరణములో భారత న్యాయవాదుల సంఘం(ఐఏఎల్) నూతన సభ్యత్వ కార్యక్రమాన్ని భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు, ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎన్.కృష్ణయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి శివరామకృష్ణలు ప్రారంభించారు.ముందుగా డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.ఈ వేణుగోపాల్ గౌడ్, గుండాల శ్యాం సుందర్లకు సభ్యత్వఇచ్చారు. అనంతరం న్యాయవాదులను ఉద్దేశించి రాగుల రాముడు ఎన్.కృష్ణయ్య, పి.శివరామకృష్ణలు మాట్లాడుతూ భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ 1982లో కోర్టులో కేసులు విచారణ క్రమంలో ఎలా క్రాస్ చేయాలని నేర్పించేవారని, తమ దగ్గరకొచ్చి కేసులు ఇచ్చినటువంటి ముద్దాయిలను కక్ష దారులను ఎలా కాపాడుకోవాలని, పేద ప్రజల కోసం పనిచేయాలని, సమాజం ప్రమాదంలో ఉన్నప్పుడు సమాజం కోసం ముందుండి ఉద్యమాలకు రూపకల్పన చేసి ఉద్యమాలను నడిపించాల్సిన బాధ్యత ప్రతి న్యాయవాది మీద ఉంటుందన్నారు.

మన బాధ్యతలను గుర్తు చేసినటువంటి మహానుభావుడని వారన్నారు. ప్రస్తుతం న్యాయవాదుల మీద రోజు రోజుకు దాడులు పెరిగి, అక్రమ కేసులు పెట్టించడం, కిడ్నాప్లు చేసి చంపుతున్నారని ఇలాంటివి జరగకుండా ఉండా అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ ను వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె.శ్రీనివాసులు కురిమెట్ల నారాయణ, నల్ల మేకల మద్దయ్య, ఎస్.శ్రీరాములు, బొంకూరి రవికుమార్, జబ్బి ఉల్లా మహమ్మద్ రఫీ,బొంతిరాళ్ల సర్పంచ్ జె.రవి మోహన్, ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలు తనిఖీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ఉపకారాగారాన్ని కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థల కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపకారాగారంలోని ముద్దాయిలతో మాట్లాడుతూ కారాగారంలోని న్యాయ సహాయ కేంద్రం ముద్దాయిలకు ఉచితమైన న్యాయ సహాయం అందజేస్తుందన్నారు. ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందన్నారు. ఏదైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే న్యాయ సహాయ కేంద్రం ద్వారా సహాయాన్ని పొందవచ్చన్నారు. ముద్దాయిల యొక్క కేసులకు సంబంధించి వాయిదా వివరాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. అలాగే న్యాయవాది ఉన్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా న్యాయవాది లేనట్లయితే ఆర్థిక సోమత లేని వారి కోసం న్యాయ సేవ సంస్థల ద్వారా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే ఆన్లైన్ నెంబర్ 15100 ద్వారా సేవలను అభ్యర్థించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరిడెంట్ శల్వంత్, న్యాయ సహాయ కేంద్రం న్యాయవాది షాహినా బేగం, సుబ్బయ్య, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : నంద్యాల జిల్లా, ఆత్మకూరు (మం) ఆత్మకూరు నుండి దోర్నాల వెళ్లేదారిలో ఉన్న ఎరువుల గోడౌన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరగగా శ్రీపతిరావుపేటకు చెందిన సుమిత్ర(26)అనే యువకుడు అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. ఇతను పల్సర్ బైక్‌పై ఆత్మకూరు వెళుతుండగా ఎదురుగా వస్తోన్న బొలేరో వాహనం ఢీకొనడంతో సుమిత్ర(26) అక్కడికక్కడే మృతి. విషయం తెలుసుకున్న ఆత్మకూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించడమైనది ప్రమాదానికి కారణమైన బొలేరో వాహనాన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-కోవెలకుంట్ల : పట్టణ పరిధిలోని స్థానిక రైతు సేవా కేంద్రంలో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఏవో నిరంజన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వివిధ పంటల్లో వస్తున్న దిగుబడి, మార్కెట్ రేట్లు గురించి రైతులకు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు డిజిటల్ అగ్రికల్చర్‌లో భాగంగా ప్రతి రైతు సేవా కేంద్రంలోని రైతులందరికీ అగ్రీ స్టాక్ ప్రాజెక్టు కింద ఫార్మర్స్ రిజిస్ట్రీ ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా రైతులను నమోదు చేయడం జరుగుతున్నది ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ లాంటి పథకాలు అర్హత సాధించా లంటే తప్పనిసరిగా ఫార్మర్స్ రిజిస్టర్ నందు నమోదు చేసుకోవలెను ఆయన అన్నారు. మండలంలో 13వేల పట్టాదారు లకు గాను ఐదు వేల మంది రైతులు రిజిస్టర్ చేసుకున్నారు. మిగతా రైతులు కూడా వెంటనే రైతు సేవ కేంద్రంలో వెళ్లి నమోదు చేసుకో వలసిందిగా రైతులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రంజాన్ మాస క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాష సిద్ధికి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇమాముల సంఘం నాయకులు పాల్గొని రంజాన్ ఉపవాస దీక్షల టైం టేబుల్ కరపత్రాలు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ నెల వంక దర్శనంతో రంజాన్ మాసం ప్రారంభమవుతుందని, ఈ ఏడాది మన దేశంలో మార్చి 1లేదా రెండో తేదీన రంజాన్ ఉపవాస దీక్ష ప్రారంభమవుతుందన్నారు. ఉపవాసం ప్రారంభించే ముందు సేహరి, ముగించే ముందు ఇఫ్తార్ నిర్వహిస్తారని, దీని కోసం నంద్యాల ఇమాముల సంఘం ఆధ్వర్యంలో ఉపవాస దీక్షల సమయ సూచిక క్యాలెండర్‌ను ఆవిష్కరించామన్నారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇమాముల సంఘం నాయకులు పాల్గొన్నారు.

హెూరాహెూరీగా వృషభరాజముల పోటీలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని పెట్నికోట నాయుని పల్లి గ్రామాల మధ్య వెలిసిన శ్రీ గుండు మల్లేశ్వర స్వామి క్రీడా మైదానం నందు మహాశివరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాలను గురువారం జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రారంభించారు. పాలపల్ల సైజు విభాగంలో రాతి దూలం పోటీలను రైతులు అశేష జనాల మధ్య ఆయన మాజీ జెడ్పిటిసి ఎర్రబోతుల ఉదయ భాస్కర్ రెడ్డి,నాయకులతో కలిసి ప్రారంభించారు. హెూరాహెూరీగా పోటీలు జరిగాయి. పోటీలలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఏడు జతల (కాండ్లు) పాల్గొన్నాయి. ప్రథమ బహుమతి రూ.30 వేలను కంబైండ్ వృషభములు వైయస్సార్ కడప జిల్లా

పెద్దముడియం మండలం గుండ్లకుంట్ల గ్రామం మర్రిబోయిన వంశీ యాదవ్ చెందిన వృషభం, వైయస్సార్ కడప జిల్లా పొద్దుటూరు మండలం నాగమ పల్లె వర్ష చెందిన వృషభం, రెండవ బహుమతి రూ.20 వేలను డొర్నిపాడు మండలం బత్తుల మనోహర్ యాదవ్‌కు చెందిన వృషభములు, మూడవ బహుమతి రూ.10వేలను సంజామల మండలం ముక్కమల్ల గ్రామం మూసాని చంద్రశేఖర్ రెడ్డి చెందిన వృషభములు, నాలుగవ బహుమతి రూ.5వేలు బేతంచెర్ల మండలం అంబాపురం గ్రామం కురువ వెంకట రాముడుకు చెందిన వృషభములు, ఐదవ బహుమతి రూ.2500వేలను బనగానపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామం కె.నాగేంద్రకు చెందిన వృషభములు గెలుపొందాయి. జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి గెలుపొందిన ఎడ్ల యజమానులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఎస్సీ కృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి, కొండారెడ్డి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తి దారులకు వంట సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలోగల శివ పాల సేకరణ కేంద్ర నిర్వాహకులు చాకలి శివ మహా శివరాత్రి సందర్భంగా పాల ఉత్పత్తిదారులకు వంట సామాగ్రిని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసి వంట సామాగ్రి పంపిణీ చేసిన శ్రీకాంత్ రెడ్డి గారిని చాకలి శివ పట్టు శాలువా పూల మాల వేసి ఘనంగా సన్మానం చేశారు. పాల ఉత్పత్తిదారుల పాడి పరిశ్రమ వెట్కపు మరింత ప్రోత్సహించేందుకు ఇటువంటి సేవ కార్యక్రమాలు దోహద పడతాయనీ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇటువంటి సాగు భూములు లేని ప్రజలు రెండు గేదెలను పెంచి పోషించుకొని పాల ఉత్పత్తిని కొనసాగిస్తే మూడు ఎకరాలలో వచ్చే పెట్టుబడి సమాంతరంగా వస్తుందని రైతులకు సూచించారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎంతగానో కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయలకుంట్ల గ్రామ పాల ఉత్పత్తిదారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సు కోసం పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - చాగలమర్రి : రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ తెలిపారు. గురువారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోవు ఎండా కాలంలో అధిక ఉష్ణోగ్రతల వలన పంటలలో తీసికోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పూత దశలలో ఉన్న పంటలలో ఫలదీకరణం జరిగి గింజలు అధికముగా రావడానికి 5 శాతం బోరాన్ పిచికారి చేసుకోవడం మంచిదని తెలిపారు. అదే విధంగా రైతు విశిష్ట సంఖ్య నమోదు యొక్క ఆవశ్యకత మరియు ఈ పంట మమోదు మరియు ఈ కె.వై.సి కొరకు చివరి తేదీ మార్చ్ 3 వ తేదీ అయినందున పంట నమోదు కాని రైతులు తప్పక నమోదు చేసుకోవాలని లేనిచో పంట భీమా వంటివి సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతారని, కొనుగోలు కేంద్రాలలో పంటను అమ్మకొనుటకు అవకాశం ఉండదని తెలిపారు.కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నీటి తొట్టిలో పడి చిన్నారి మృతి

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని రెడ్డిపల్లె గ్రామంలో నీటి తొట్టిలో పడి ఏడాది చిన్నారి మృతి చెందిన సంఘటన పలువు రిని కన్నీరు తెప్పించింది. వివరాల్లోకెళితే గ్రామానికి చెందిన చిన్న రాయుడు, నీరజ దంపతులకు ఇద్దరు కుమారులు వీరిలో చిన్న కుమారుడు సూర్య(1) కు ఏడాది వయస్సు ఉంది. తల్లిదండ్రులు ఇంటిదగ్గర పనులు చేసుకుంటూ ఉండగా చిన్నారి సూర్య ఆడుకుంటూ నీటి తొట్టి లో పడి ఊపిరి ఆడక మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. చిన్నారి మృతి చెందడంతో తల్లిదండ్రులు దుఃఖంతో విలపించారు. చిన్నారి మృతి చెందడంతోగ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

రెండు బైకులు చోరీ

విశాలాంధ్ర - మహానంది : మహానందీశ్వరుని దర్శనార్థమై వచ్చిన భక్తుల రెండు బైకులు చోరీకి గురైనట్లు తెలిసింది. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తుల వాహనాలకు పోలీసులు ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. అయితే దొంగలు తమపని సులువుగా చేసుకెళ్లారు. గత రెండు రోజుల క్రితం ఆలయానికి వచ్చిన భక్తుల సొమ్మును దొంగలు దోచుకెళ్లారు. మరుసటి రోజు ఆలయంలో భక్తుల సొమ్ము చోరీ కాగా ఒక స్కూటీ, బైకు చోరీకి గురైనట్లు తెలిసింది.

చిన్నకోనేరు వద్ద చోరీ

విశాలాంధ్ర - మహానంది : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మహానంది క్షేత్రానికి వచ్చిన భక్తుల సొమ్ము చోరీకి గురైంది. గురువారం ఎల్లార్తి గ్రామానికి చెందిన లక్ష్మీకాంత రెడ్డి అనే భక్తుడు మహానందీశ్వరుని దర్శనార్థం వచ్చాడు. చిన్న కోనేరులో స్నానమాచరించేందు వెళ్లిన సమయంలో అరుగుపై ఉంచిన దుస్తులలో ఉన్న రూ.28 వేలు నగదును దోచుకెళ్లినట్లు బాధితుడు మహానంది పోలీసులకు పిర్యాదు చేసారు.

శేషవాహణంపై ఉత్సవ మూర్తులు

విశాలాంధ్ర - మహానంది : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గురువారం శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవ విగ్రహాలు శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారామ్ బట్, హనుమంతు శర్మ, ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు జనార్దన్ శర్మ,ఋత్వికులు ఆలయ ఈఓ శ్రీనివాస రెడ్డి ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఏ ఈఓ మధు, సూపర్డెన్స్ శశిధర్ రెడ్డి, దేవిక, శ్రీశైలం శ్రీనివాసులు, ఆర్ ఎస్ శ్రీనివాసులు, ఆలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

కన్నులపండుగ్గా శ్రీ బుగ్గ రమేశ్వరుడి కళ్యాణం

విశాలాంధ్ర - ఓర్వకల్లు : మండలంలోనిపరిధిలోని కాల్వ బుగ్గ దేవస్థానంలో గురువారం తెల్లవారు జామున శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి భ్రమరాంభ దేవి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. ముందుగా ఆలయ గర్భ గుడిలో నూతన పట్టు వస్త్రాల తో స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ముస్తాబు చేశారు. అక్కడి నుంచి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళ్యాణ కట్ట వరకు భాజ, భాజంత్రీలతో ఊరేగించి, కళ్యాణ కట్టపై అధిష్టించిన స్వామి అమ్మవార్లకు వేద పండితులు వేద మంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా కళ్యాణం జరిపించారు. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. గంటసేపు జరిగిన కళ్యాణం వీక్షించిన భక్తులు తన్మయత్వం చెందారు.

చీటర్.. కమ్మరి పరమేష్‌ను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : చీటింగ్, నకిలీ ఫోర్జరీ, ఫేక్ పట్టాలు క్రియేట్ చేసి ఇచ్చి మళ్ళీ బాధితున్నే బెదిరిస్తూ దౌర్జన్యం చేస్తున్న కేసులో నిందితుడైన సీపీఐ(ఎం) జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు అని చెప్పుకుంటున్న కమ్మరి పరమేశును ఎస్సై నిరంజన్ రెడ్డి వెంటనే అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించాలని బాధితుడు బోయ నరసింహులు డిమాండ్ చేశాడు. గురువారం బోయ నరసింహులు పోలీసు పోలీస్ స్టేషన్ ముందు విలేకరులతో మాట్లాడుతూ నకిలీ పట్టాలు ఇచ్చి తన దగ్గర రూ.2.80 లక్షలు నగదు తీసుకొని నా కుటుంబ సభ్యుల నలుగురి పేర్లపై నాలుగు నకిలీ ఇంటి పట్టాలు అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి ఇచ్చాడని తెలిపారు. సర్వేనెంబర్ 377 నందు, సదరు పట్టాలకు స్థలం చూపి హద్దులు వేయండి అని స్థానిక మండల రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయం అధికారులను కోరగా నా పట్టాలు పరిశీలించిన రెవెన్యూ అధికారులు సర్వేనెంబర్ 377 చెరువు అని, చెరువుకు పట్టాలు ఎవరిచ్చారని, పైగా ఇవి నకిలీ ఫోర్జరీ పట్టాలని తేల్చారన్నారు. పట్టాలు ఇచ్చిన కమ్మరి పరమేష్ దగ్గరకు వెళ్లి అడగగా పట్టాలు నకిలీవని, ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని, నీకు, నా స్థలంలో ఐదు సెంట్లు స్థలం ఇస్తానని ఒప్పుకొని ఇవ్వకుండా, పైగా నన్నే ఎస్సై దగ్గరికి పిలిపించి బూతులు తిట్టించడమే కాకుండా తనను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కమ్మరి పరమేశ్ పై, ఈ

నెల 17న జిల్లా ఎస్పీ గవఫిర్యాదు చేయడం జరిగిందని, ఎస్పీ ఆదేశాలతో ఎస్సై కమ్మరి పరమేష్‌పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కేసు నెంబర్ 15/2025 సెక్షన్ 318(2), 336(3), 340(2)351(2) కేసు నమోదు కాబడిన కమ్మరి పరమేష్ కనీసం స్టేషన్ పిలిపించడం, దండించడం జరగలేదని తెలిపారు. కమ్మరి పరమేష్‌కు ఎస్సై సపోర్ట్ చేస్తున్నాడనడానికి ఇదే నిదర్శనమన్నారు. నిందితుడు పరమేష్ శిక్షించాల్సించాల్సింది పోయి ఆయనకే వంతపడడం ఎస్సై నిరంజన్ రెడ్డి స్పెషల్ ఇంట్రెస్ట్ ఏమిటో అర్థం కావడం లేదన్నారు. కూలి పని చేసుకుని రెక్కల కష్టంతో బ్రతికే తనను రూ.2.80 లక్షల నగదు తీసుకొని మోసం చేసి నకిలీ ఫోర్జరీ సంతకాలతో నకిలీ పట్టాలు ఇచ్చిన కమ్మరి పరమేష్‌ను అరెస్టు చేసి, తనకు న్యాయం చేయాలన్నారు.

మూడు నెలల గడువు పొడిగింపు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మూడు నెలలు పాటు అనగా మార్చి ఒకటో తేదీ నుండి మే 31 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపుకు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా ఉత్తర్వులు జారీచేసినట్లు కర్నూలు సమాచార శాఖ డిఐపీఆర్వో జయమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లాలో ప్రస్తుతం ఫిబ్రవరి 28, 2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు వాలిడిటీ కలిగి పని చేయుచున్న పాత్రికేయులకు మాత్రమే మార్చి 1, 2025 నుండి మే 31 వరకు పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని, సంబంధిత మీడియా యాజమాన్యం వారి సంస్థలో పని చేయుచున్న, తొలగించిన జర్నలిస్టుల వివరాలను జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి, కర్నూలు వారి కార్యాలయంలో అందచేయాలని డీఐపీఆర్వో ఆ ప్రకటనలో తెలియజేశారు.

పూర్వ విద్యార్థులకు ఆహ్వానం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: స్థానిక క్లస్టర్ విశ్వవిద్యాలయ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల(పు)లో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని మార్చి ఒకటో తేదీన నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు వై.జయరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పు) పూర్వ విద్యార్థుల కమిటీ కన్వీనర్ డా.కేజీ మల్లికార్జున మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.ఇందిరాశాంతి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుందని, పూర్వ విద్యార్థులందరూ పెద్ద సంఖ్యలో హాజరై కళాశాల అభివృద్ధికి, అభ్యున్నతికి తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి క్లస్టర్ విశ్వావిద్యాలయ ఉపకుల పతివర్యులు ఆచార్య డీవీఆర్ సాయి గోపాల్, రిజిస్ట్రార్ ఆచార్య కట్టా వెంకటేశ్వర్లు పాల్గొంటారని తెలిపారు.

రేపు మంత్రాలయానికి నారా లోకేష్ రాక

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు: మార్చి నెల ఒకటో తేదీన, శనివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంత్రాలయం రానున్నారు. ఉదయం 8 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుండి హెలికాప్టర్ ద్వారా బయల్దేరి మంత్రాలయం చేరుకుంటారు. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి వార్లను దర్శించుకుంటారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరము 11.30 మంత్రాలయం నుండి హెలికాప్టర్ ద్వారా తాడేపల్లి లోని తన నివాసం చేరుకుంటారు.

పెండింగ్ డీఏలు, మధ్యంతర భృతి ప్రకటించండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగుల డీఏలు, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.గోఖారి, టీకే జనార్దన్‌లు డిమాండ్ చేశారు. గురువారం ఎంఆర్సీ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు కావస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరంకు చొరవ చూపకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన కూటమి నాయకులు ఇచ్చిన హామీలను వెంటనే కూటమి ప్రభుత్వం అమలుపరచాలని కోరారు. పీఆర్సీ అమలు ఆలస్యమైనందున వెంటనే 12వ పీఆర్సీ కోసం కమిటీని వేసి 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు ఎంసీ సుంకన్న, వీరి చంద్ర యాదవ్, రమేష్ నాయుడు, షణ్ముర్తి, షఫీ, నారాయణ, వెంకటేశ్వర్లు, బి.సుంకన్న, రామ్మోహన్ రెడ్డి, పి.నాగేంద్రప్ప, మహాదేవప్ప, నారాయణ, రామకృష్ణ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర -హొళగుంద: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో గురువారం ఎస్ఎస్వీ ఆధ్వర్యంలో 8వ సారి చలివేంద్రాన్ని సర్పంచ్ చలువాది రంగమ్మ ప్రారంభించారు. సర్పంచ్ చలువాది రంగమ్మ, ప్రిన్సిపాల్ ప్రవీణ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నాయని, వడదెబ్బ శోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. చలివేంద్రం వల్ల విద్యార్థులకు, ప్రజలకు, ప్రయాణికులకు తాగునీటి అవసరాలు తీరుతాయన్నారు. ప్రజలు నీటి వృధా చేయకుండా చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ జిల్లా ఉపాధ్యా క్షుడు ఎస్కే గిరి మాట్లాడుతూ ఎండాకాలం ప్రతి సంవత్సరం ఆదోని ఎల్లార్తి బళ్లారి వెళ్లే ప్రయాణకులు యాత్రికులు నీళ్లు ఇబ్బంది పడకుండా తాగడానికి చలివేంద్రం ఏర్పాటు సినట్లు తెలిపారు. వైసీపీ సీనియర్ నాయకుడు శేషప్ప, మరిమల్ల, సిద్దప్ప, చిన్న లింగన్న, అధ్యాపకులు మల్లికార్జున, బసవయ్య స్వామి, తదితరులుఫల్గొన్నారు.

అక్రమ ఆన్‌లైన్ నమోదును తొలగించాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: వసంతప్ప భూములను అక్రమం గా ఆన్‌లైన్ నందు నమోదు చేయించుకున్న వాటిని తొలగించాలని చింతమాను పల్లె గ్రామస్తులు కోరారు. గురువారం తహశీల్దార్ పురుషోత్తంకు వినతి పత్రం అందజేశారు. మండల పరిధిలోని చింతమానుపల్లి గ్రామంలో వసంతప్ప గుడికి సంబంధించిన భూమి సుమారు 14 ఎకరాలను ఆలయ నిర్వాహకులు బోయ పెద్ద రాఘవన్న, బోయ చిన్న రాఘవన్న, బోయ కృష్ణ మూర్తి, బోయ వెంకటేష్, బోయ మంత్రి కారీ రాముడు, బోయ రంగన్నలు అక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ గుడికి సుమారు 60 ఎకరాలు ఉందని, కానీ సర్వే నంబర్ 70లో 13 ఎకరాల 87 సెంట్లు ఉన్న భూమిని ఆన్‌లైన్ చేసుకోవడం తగదన్నారు. వీరంతా దాయాదులేనని, ఏటా ఒక కుటుంబం వసంతప్ప గుడి ఆలన పాలన చూస్తూ వచ్చే వనరులను అనుభవిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం భూముల విలువ కోట్లలో ఉందని, వారి చేసుకున్న అక్రమ ఆన్‌లైన్ నమోదును తొలగించి, వారి చెర నుండి భూమిని కాపాడాలన్నారు.

వసతి గృహం ఎదురుగా ఉన్న డంపింగ్ యార్డ్‌ని ఎత్తివేయాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - కోసిగి : సమీకృత బాలుర వసతి గృహం ఎదురుగా ఉన్న డంపింగ్ యార్డ్‌ని ఎత్తి వేయాలని, డంపింగ్ యార్డ్ ఎత్తు వేయకుంటే ఆందోళన ఉద్రిక్తం చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఈరేష్ అన్నారు. గురువారం కోసిగి మండలలోని సమీకృత బాలుర వసతి గృహం ఆవరణంలో అన్న డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కోసిగి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి తిరుమలేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఈరేష్ మండల కార్యదర్శి అంజి మాట్లాడుతూ సమీకృత బాలుర వసతి గృహం డ్రైనేజీ సిస్టం, ప్రధాన గేటు, తాగునీరు, పరిసరాల శుభ్రంగా ఉంచాలన్నారు. డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రభుత్వాధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు అందజేసిన డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేయకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా అంగన్వాడీ విద్యార్థులు హాస్టల్ విద్యార్థులు గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు గ్రంథాలయానికి వస్తున్న విద్యార్థులు ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారన్నారు. నూతనంగా వచ్చిన సబ్ కలెక్టర్ భరద్వాజ్ స్పందించి వసతి గృహం హాస్టల్‌ను రెండు సార్లు సందర్శించి హాస్టల్‌కు మౌలిక వసతులు, పరిసరాల శుభ్రతను, డ్రైనేజీ, సిస్టం మెయిన్ గేటు, ఏర్పాటు చేసి డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని స్థానికంగా ఉన్న అధికారులకు ఆదేశించారు. వాటి విషయంపై పంచాయతీ సెక్రెటరీ తిరుమలేశ్వర్ రెడ్డిని వివరణ కోరగా పంచాయతీ సెక్రెటరీ విద్యార్థి సంఘ నాయకులకు గేటుతో పాటు డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి. కానీ డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు, మురళి, ప్రసాద్, శ్రీధర్, వీరేంద్ర, శివ, యలప్ప, కృష్ణమోహన్, అనిల్, హాస్టల్ విద్యార్థులు నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు

పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తాం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి ఒకటో తేదీ నుంచి 20వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని గురువారం ఆర్ఐఓ గురువయ్య శెట్టి తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 69 సెంటర్లలో నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి సంవత్సరం 23,098 మంది, ద్వితీయ సంవత్సరం 22,227 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని ఆయన తెలిపారు. పరీక్ష పత్రాలు 22 పోలీస్ స్టేషన్లో, మూడు సెట్లను భద్రపరచడం జరిగిందన్నారు. 7 సెంటర్లలో సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని, ఎనిమిది రూట్లలో ఇంటర్ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు బస్సు సౌకర్యాలు లేవని, ఆర్టీసీ డీఎంను బస్సు సౌకర్యం కల్పించాలని కోరడమైందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు చేయాలని డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ వారిని కోరామని, అన్ని పరీక్ష కేంద్రాలలో ఏఎన్ఎం సిబ్బంది ఏర్పాటు చేయాలని డీఎంహెచ్ఓకు

కోరడమైనది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ లాలప్ప, డీఈసీ మెంబర్స్ కె.నాగభూషణ్ రెడ్డి, యు.పద్మావతి, జీఎస్ సురేంద్ర చంద్ర, డిస్టిక్ బల్క్ కె.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మతభావాలను చేర్చడం ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు: జాతీయ విద్యా విధానం-2020ను తక్షణమే ఉపసంహరించాలని, పాఠ్యాంశాల రూపకల్పనలో మత విశ్వాసాలను చెరుస్తున్న కేంద్ర ప్రభుత్వం కుట్రలను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ గట్టు తిమ్మప్ప అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం ఏసేపు, జిల్లా కో కన్వీనర్ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం - 1938 అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇస్మాయిల్, మరియానందం, డీటీఎఫ్ కర్నూలు జిల్లా శాఖ అధ్యక్షులు వీజీ వెంకటరాముడు, పీడీఎస్‌యూ కర్నూలు నగర కమిటీ కార్యదర్శి రమణ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, జాతీయ విద్యావిధానం - 2020 పేరిట కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాల పై పెత్తనం చెలాయిస్తూ వుందని, విద్యారంగంలో రాష్ట్రాల హక్కులను హరిస్తు, విద్యాహక్కు - 2009 లోని విధానా లను కాల రాస్తు వుందని, విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని హరించి వేస్తూ వుందని విమర్శించారు. ఇంకా డీటీఎఫ్ బాధ్యులు రోశన్న, ఏపీ సుబ్బరాయుడు, ఏపీటీఎఫ్ బాధ్యులు సురేష్‌లు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మేశ్వర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర -వెల్దుర్తి: పట్టణ సమీపంలోని బ్రహ్మగుండం ప్రముఖ శైవ క్షేత్రంలో బుధవారం జాగరణ ఘనంగా జరిగింది. స్వామి వారికి ప్రత్యేక పూజలు అనంతరం అర్ధరాత్రి 12:30 నిమిషాలకు బ్రహ్మేశ్వర స్వామి కళ్యాణంలో ఘనంగా నిర్వహించినారు. స్పెషల్ ఆఫీసర్ హనుమంతు, ఈవో ఆంజనేయులు, మద్దిలేటి, శేఖర్ రెడ్డి, అర్చకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా శివరాత్రి రథోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - తుగ్గలి: బోడ బండ శ్రీ తిమ్మగురుడు, ఈయన శిస్యుడు పక్కీరప్ప తాత ఆలయం ఎంతో మహిమాన్విత గల ఆలయమని ఇక్కడ ప్రతితి. ఈ రెండు ఆలయాలు ఆనుకొని ఉంటాయి. ఈ ఆలయంలో భక్తులు తమ కోర్కెలు కోరిన వెంటనే అనుగ్రహం లభిస్తుందని, సంతానం లేనివారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని ఇక్కడి భక్తుల విశ్వాసం. పక్కీరప్ప, యల్లప్ప, ఆంజనేయ తాతల రథోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ రథోత్సవాన్ని తిలకించడానికి కర్నూలు, నంద్యాల, అనంతపురం, బళ్ళారి, హైదరాబాద్ నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతోపుణ్యక్షేత్రం కాస్త భక్తులతో కిటకిటలాడింది.

నాగలింగేశ్వర రథోత్సవం రమణీయం

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని చనుగొండ్ల గ్రామంలో శ్రీ నాగలింగేశ్వర స్వామి రథోత్సవం గురువారం రమణీయంగా సాగింది. కేశవ నాగ లింగేశ్వర బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండోరోజు ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శ్రీ నాగ లింగేశ్వర రథోత్సవం కార్యక్రమం నిర్వహించగా రథోత్సవంపై ఉత్సవ మూర్తులైన శివ, కేశవులు భక్తులకు దర్శనమిస్తూ ఊరేగింపుగా సాగారు. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు తిరుమలరెడ్డి గోవిందరెడ్డి, మాధవస్వామి, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి తాగునీటి సమస్య తీర్చండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రంలోని అంగన్వాడీ-6 కేంద్రానికి తాగునీటి సమస్య తీర్చాలని అంగన్వాడీ కార్యకర్త చిట్టెమ్మ అధికారులను కోరారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి బాలింతలకు, గర్భిణీలకు, చిన్నపిల్లల కోసం గ్రామ పంచాయతీ తాగునీటి పైపు లైను వేయడం జరిగిందన్నారు. అయితే అంగన్వాడీ కేంద్రంకు వేసిన పైపులైను నుంచి ప్రజలు అక్రమంగా పైపు లైను వేసుకొన్నారని, దీంతో తమ కేంద్రానికి తాగునీరు సక్రమంగా సరఫరా లేక నీటి కొరత ఏర్పడిందన్నారు. ఈ విషయంపై తహశీల్దార్, ఎంపీడీఓ, స్పందన కార్యక్రమంలో వినతిపత్రాలు ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కేంద్రానికి పోషక వాటిక పథకం మంజూరు అయిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా వేసుకొన్న పైపు లైను తొలగించి, అంగన్వాడీ తాగునీటి సమస్య తీర్చాలని కోరారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి : వీసీ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రాయల సీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి.వెంకట బసవరావు వర్సిటీ అధికారులను ఆదేశించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని పురుషుల, మహిళల హాస్టళ్లను వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎన్.టి.కె. నాయక్‌తో కలిసి ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టళ్లలోని వంటశాల, భోజనశాలను పరిశీలించారు. వసతిగృహాల్లో విద్యార్థినీ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీఇచ్చారు. మెస్బిల్లులు విద్యార్థులకు అందుబాటులో ఉండేట్లుగా చూస్తూనే నాణ్యత కలిగిన పదార్థాలను వినియోగించాలని ఆయన అధికారులకు సూచించారు. హాస్టళ్లలో పెండింగ్ ఉన్న సివిల్ ఎలక్ట్రికల్ పనులను త్వరగా పూర్తిచేయాలని ఇంజినీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ముందస్తు ప్రణాళికతో నీటికొరత లేకుండా చూసుకోవలసిందిగా ఆదేశించారు.

ఉపాధి హామీ వేతనాలు అందజేయాలి : సీపీఐ

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: వలసలు నివారించడంలో, ఉపాధి హామీ పథకం సక్రమంగా నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఐ మండల సహాయ కార్యదర్శి రాజీవ్ అన్నారు. ఉపాధి హామీ కూలీలతో కలసి గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వలసల నివారణ, ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఉపాధి హామీ పనులు ప్రారంభించి మూడు నెలలు గడిచినప్పటికీ ఒక్క నెల వేతనాలు సైతం చెల్లించలేదన్నారు. ఒక్కో కూలీకి వారానికి రూ.400 ఇవ్వడం సిగ్గుచేటన్నారు. ఇంతవరకు బకాయి పడ్డ రెండు నెలల వేతనాన్ని కూలీల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు అందజేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షుడు మాధవ్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

బెల్లం ఊట ధ్వంసం

విశాలాంధ్ర -ఆలూరు: నియోజక వర్గంలోని హొళగుంద మండలం నెరనికి, కొత్తపేట గ్రామాలలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ పోలీసులు దాడులు నిర్వహించి 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ సీఐ లలితా దేవి, ఎస్సై నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు తమ సిబ్బందితో కలిసి నెరనికి తాండా, కొత్త పేట గ్రామాలలో దాడులు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నవోదయం 2.0 లక్ష్యాన్ని వివరిస్తూ అవగాహన కల్పించారు. హాలహర్వి మండలంలోని విరుపాపురం గ్రామంలో దాడులు నిర్వహించి, ఓ వ్యక్తి వద్ద నుండి 58 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీన పర్చుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు మాలవ్య, సోమేశు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం సంభవిస్తేనే స్పందిస్తారా?

ప్రజల ప్రాణాలకు పొంచివున్న ప్రమాద ఘంటికలు

నిలువెత్తు నిదర్శనం విద్యుత్‌శాఖ అధికారులు నిర్లక్ష్యం

విశాలాంధ్ర -దేవనకొండ : అధికారులు ప్రమాదం జరిగిన తర్వాతే అధికారులు స్పందిస్తారా.. ప్రజల ప్రాణాలు పోయిన తర్వాత నేరుగా విచారణలు, కమిటీల పేరుతో మాయచేసే చర్యలకు సిద్ధమవుతారా అంటూ విద్యుత్ శాఖ అధికారులపై ప్రజలు చర్చించుకుంటున్నారు. పట్టణంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కనీస భద్రతా కరువైంది. దీంతో ఘోర ప్రమాదాలు సంభవించే పరిస్థితి లేకపోలేదు. ఇప్పటికే ఎండాకాలం సమీపించింది. ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం పెరుగుతుంది. అయితే, విద్యుత్ శాఖ అధికారులు ఈ సమస్యను పూర్తిగా ఈ సమస్య తమది కాదన్నట్లుగా నిర్లక్ష్యం చేస్తూ, ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కనీస భద్రత చర్యలు చేపట్టడం లేదు. గోడలు, కంచె లేకుండా వీధుల్లో ట్రాన్స్‌ఫార్మర్లను అజాగ్రత్తగా ఉంచారు. చిన్నచిన్న దుకాణాలు, వ్యాపార ప్రాంగణాలు ట్రాన్స్‌ఫార్మర్లకు అతి సమీపంలో ఉన్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనంటూ భయంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. గతంలో అనేక దఫాలు అధికారులను ప్రజలు, ప్రజాప్రతినిధులు హెచ్చరించినా, అధికారులు మాత్రం వినిపించుకోలే స్థితి లేదు. ఎండాకాలంలో విద్యుత్ లోడుతో ట్రాన్స్‌ఫార్మర్లు దగ్ధమయ్యే ప్రమాదం ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ అధికారులు ఈ సమస్యను సీరియస్‌గా తీసుకొని, తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ భద్రతా గోడలు, కంచె నిర్మాణం చేపట్టి, ప్రమాదాలు జరగకుండా చూస్తారా.. లేదోమరి వేచి చూడాల్సిందే..

శునకాల బెడద నియంత్రణకు చర్యలు

- శస్త్ర చికిత్స కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్ రవీంద్ర బాబు
- చికిత్సలకు ఏడబ్ల్యూబిఐ అనుమతులు మంజూరు
- సంతాన నిరోధక శస్త్ర చికిత్సలను ప్రారంభించినట్లు వెల్లడి

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : నగరంలో శునకాల బెడద నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అన్నారు. గురువారం ఆయన గార్గేయపురం డంప్ యార్డులోని శునకాల సంతాన నిరోధక శస్త్ర చికిత్స కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కుక్కల బెడద నియంత్రణకు సంబంధించి, వాటికి సంతాన నిరోధక శస్త్ర చికిత్సలను తిరిగి పునఃప్రారంభించినట్లు వెల్లడించారు. ఏజెన్సీకి ప్రాజెక్ట్ రికగ్నేషన్ సర్టిఫికెట్ లేనందున గత ఏడాది ఆగస్టు 8న శస్త్ర చికిత్సలు నిలిచిపోయాయని, తిరిగి ప్రారంభించేందుకు అనుమతుల కోసం ఇటీవల భారత జంతు సంక్షేమ మండలికి దరఖాస్తు చేసుకున్నామన్నారు. మండలి సభ్యురాలు గత నెల 8న శస్త్ర చికిత్స కేంద్రాన్ని పరిశీలించారని, ఇటీవల అనుమంతులు మంజూరు చేశారన్నారు. దీంతో శునకాలకు శస్త్ర చికిత్సలను పునః ప్రారంభించడం జరిగిందని, ఒక్కొక్క శునక శస్త్ర చికిత్సక రూ.1500లను ఏజెన్సీకి నగరపాలక వెచ్చిస్తుందన్నారు. నగరంలో దాదాపు 15 వేల శునకాలు ఉండొచ్చని, గతంలో 10054 శునకాలకు ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

మంత్రి ఫరూక్‌ను కలసిన రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల: రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ గురువారం నంద్యాల టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరుక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వక్ఫ్ బోర్డు రాష్ట్ర ఛైర్మన్‌గా షేక్ అబ్దుల్ అజీజ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి నంద్యాలకు విచ్చేసిన సందర్భంగా నంద్యాల జిల్లా ఇమాముల సంఘ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఇమాముల సంఘం నాయకులు ముస్లిం మైనారిటీల సమస్యలను మంత్రి ఫరుక్, వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ దృష్టికి తీసుకువచ్చారు. మస్జీద్ నందు విధులు నిర్వహిస్తున్న ఇమాముల మౌజన్ల గౌర వేతనం, ముస్లిం మైనారిటీల విద్య, ఉపాధి అవకాశాలు, వక్ఫ్ భూముల పరిరక్షణ, మసీదుల అభివృద్ధి వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరుక్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ భూముల రక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సబిహా పర్వీన్, నంద్యాల జిల్లా ముస్లిం మైనారిటీల నాయకులు, ఇమామ్‌లు, టిడిపి పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, టిడిపి కౌన్సిలర్లు, వివిధ ముస్లిం సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్, భగత్ సింగ్ ఫోటోలను తొలగించడంపై నిరసన

విశాలాంధ్ర – పాములపాడు: ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, భగత్ సింగ్ ఫోటోలను తొలగించడంపై గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పాముల పాడులోని బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి అంకన్న ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షావలి, మండల ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, వైసీపీ నాయకులు మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ ముర్తుజాఅలి, శెట్టి. శివలింగం, బీసీ సంఘం నాయకుడు జి.సాయి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉన్న అత్యంత గౌరవనీయులైన భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మరియు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ చిత్రపటాలను తొలగించి, అక్కడ పీఎం నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఫోటోలను పెట్టడం భారతీయులందరికి చాలా అవమానకరమన్నారు. మొత్తానికి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను, భారత రాజ్యాంగాన్ని భూస్థాపితం చేయాలని దుర్మార్గమైన ఆలోచన చేస్తుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత, బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై దాడులు చేసి అమాయకులను చాలామందిని చంపడం చాలా బాధాకరమన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, దేశాన్ని అభివృద్ధి చేయకుండా ప్రజల దృష్టిని మళ్ళించడానికి చర్చిలపై, మసీదులపై దాడులు చేయించడం, కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి, అన్నదమ్ములుగా ఉన్న బహుజనులను విడదీస్తున్నారన్నారు. అంబేద్కర్, భగత్ సింగ్ ఫోటోలను వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఎం. వెంకట రమేష్, ప్రజాసంఘాల నాయకులు ఎస్.నాగరాజు, కె.రాజశేఖర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఐవై హెయిర్ మాస్క్‌తో వేడిని అధిగమించవచ్చు

విశాలాంధ్ర – కర్నూలు: డీఐవై హెయిర్ మాస్క్‌తో మృదువైన, పోషకమైన జుట్టు సొంతం చేసుకోవడంతోపాటు వేడిని అధిగమించ వచ్చని సంస్థ ప్రతినిధులు తెలిపారు. వేసవికాలం సమీపిస్తుందని ఇది మీ జుట్టును తేమను తీసివేస్తుం దన్నారు. ఈ సీజన్లో మీ జుట్టును ఆరోగ్యంగా హైడ్రేట్‌గా ఉంచడానికి సరైన పదార్థాలతో దానిని పోషించడం చాలా అవసరమన్నారు. సులువైన ఇంకా ప్రభావవం తమైన మార్గం కోసం పారాచూట్ అడ్వాన్స్ అలోవెరా ఎన్‌రిచ్డ్ కొబ్బరి నూనె వన్-స్టాప్ పరిష్కారంగా ఉంటుందన్నారు. అలోవెరా, కొబ్బరి యొక్క మంచితనంతో సమృద్ధిగా ఉన్న ఈ తేలికపాటి, జిగట లేని ఫార్ములా గొప్ప పోషణను అందిస్తుందన్నారు. ఎటువంటి అదనపు తయారీ అవసరం లేకుండా, వేసవిలో మీ జుట్టును 2 రెట్లు సున్ని తంగా, మృదువుగా చేస్తుందన్నారు. డీఐవై నరిషింగ్ హెయిర్ మాస్క్‌ను ఇష్టపడేవారికి, మృదువైన పేస్ట్‌లా తయారుచేయడానికి కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్‌తో తాజా అలోవెరా జెల్‌ను కలపా లన్నారు. వారానికి రెండు నుండి మూడు సార్లు ఇలా చేయడం వల్ల తేమను పునరుద్ధరించడానికి, జుట్టు నిస్తేజతను నియంత్రించ డానికి జుట్టును మృదువుగా, పోషకమైనదిగా చేయడానికి తోడ్పడుతుందన్నారు.

ఘనంగా చంద్రమోలేశ్వర రథోత్సవం

విశాలాంధ్ర – పెద్దకడబూరు : మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామంలో వెలిసిన చంద్రమౌలేశ్వర స్వామి రథోత్సవం వేడుకలను గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి వారికి పంచామృతాభిషేకం, కుంకుమర్చన, పుష్పభిషేకం, మహా మంగళ హారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వాహించారు. అనంతరం భక్తులు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయం సంధ్యవేళల్లో భక్త జనసందోహం మధ్యన రథోత్సవన్ని గ్రామ పురవీదుల గుండా ఊరేగించారు. ఆనంతరం చిన్నారుల కోలాటాలు ప్రజలను అలరించాయి. నాయకులు శివరామి రెడ్డి, గజేంద్ర రెడ్డి, మహాభాలేశ్వర్, ఎంపీటీసీ సభ్యులు మల్లేష్, మాజీ సర్పంచ్ తిక్కయ్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

విశాలాంధ్ర – కోవెలకుంట్ల : మండల పరిధిలోని గులదుర్తి గ్రామంలోని జంబుకేశ్వర స్వామి ఆలయంలో జంబుకేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శివ పార్వతి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా సాగింది బుధవారం రాత్రి సాగింది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని జంబుకేశ్వర స్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో ఇక్కడికి చేరుకొని బుధవారం రాత్రి శివపార్వతులకు ప్రత్యేక పూజలు చేసి అనంతరం స్వామివారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గురువారం అన్నదాన వివరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం శివపార్వతుల గ్రామోత్సవ కార్యక్రమం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నిర్వహించారు.

వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

విశాలాంధ్ర – ఆస్పరి : మండల పరిధిలోని బిణిగేరి గ్రామ సమీపంలోనే శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీ పంచలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించు కొని గురువారం ఆదిదంపతుల శివపార్వ తుల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఆలయ నిర్వాహకులు శ్రీనివాస నాయన, రమణా దేవి దంపతులకు ఆధ్వర్యంలో వేదపండితులు రాజుస్వామి, అనిల్ స్వామి, సంతోష్ స్వామి, బాలాజీ స్వామి, స్వాములు వేదమంత్రాలతో జరిపించారు. రాత్రి 12గంటలకు లింగోద్భవ సమయంలో జ్యోతిని వెలిగించారు. అనంతరం స్వామి వారికి ఆలయంలో తెల్లవారుజామున గంటలకు గంగపూజ, గురుబిడ్డలకు కంకణధారణ నిర్వహించారు. ఉదయం రుద్రహెూమం, పుష్పాబి . షేకం, ఆకులపూజ, మహామంగళారతి నిర్వహించి, గౌరవయ్యల పాలపూజ నిర్వహించారు. 10.50లకు మేష లగ్నము నందు శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరిపించారు. చిగళి గ్రామానికి చెందిన నాగలింగయ్య స్వామి, శంకరయ్యస్వామిలు వీరభద్రస్వామి వేషాధారణ వేయడంతో భక్తులు, చిన్నారులను ఆకట్టుకుంది. మధ్యాహ్నం భక్తుల చేత గండాదీపం, అంబలి ప్రసాదం అందించారు. సాయంత్రం శివపార్వతులను పల్లకిలో కూర్చోబెట్టు కుని గంధంతో నందికోలు సేవ మధ్య బసవేశ్వరుడిని ఊరేగింపుగా శ్రీగిరి ప్రదక్షిణలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ గంధం ఉత్సవంలో శ్రీనివాసనాయన, రమాదేవి దంపతులను భక్తులు గంధంతో ముంచెత్తారు. రాత్రి స్వామి వారికి ఉయ్యాల సేవ, గొల్ల లక్ష్మన్న యాదవ్ చిగలి వారి ఆధ్వర్యంలో పంచమాంకములు నాటక ప్రదర్శన నిర్వహించారు. పార్వతి పరమేశ్వరుల కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలతో పాటు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు తరలి వచ్చి శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్, ఎంపిటిసి లక్ష్మీ, పెద్దలు భీమన్న,గురూజీ, నాగయ్య, వెంకటేష్, వీరేష్, సుధ, నాగరాజు, శ్రీనివాసులు, తిక్కయ్య, రంగన్న, తలారి సూరి, మూకన్న, దాసు, రవిచంద్ర, రవీంద్రబాబు, భాస్కర్, ధర్మరాజు, మూర్తి,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవాలు

విశాలాంధ్ర – సి.బెళగల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో ఆయా గ్రామాల్లో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యానోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గట్టు మల్లికార్జున స్వామి ఆలయంలో కళ్యాణం కమణీయంగా జరిగింది. యనగండ్ల గ్రామ శివాలయంలో ప్రభోత్సవం, కొండాపురంలో నడిపి లోకేశ్వర్ రెడ్డి ఇంటి నుండి విగ్రహాల ఊరేగింపు ఆపై ప్రభోత్సవం నందికోలు సేవా ఆటలు తదితర కార్యక్రమాలను వేడుకగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా గ్రామాల్లో భక్తుల సందడి నెలకొంది.

వైభవంగా చిన్న గుప్త మహేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం

విశాలాంధ్ర – ఆత్మకూర్ రూరల్ : మండల పరిధి లోని శ్రీపతిరావు పేట సమీపం లోని నల్లమల అభయారణ్యం గుమితంలో వెలసిన చిన్న గుప్త మహేశ్వర స్వామి వారి ఆలయంలో ఎంతో వైభవంగా మహాశివ రాత్రి వేడుకలు నిర్వహించారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలతో ఆ చిన్న గుప్త మహేశ్వర స్వామి దంపతులకు కన్నుల విందుగా కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

అహెూబిలం చేరుకున్న పారువేట ఉత్సవ పల్లకి

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : పారువేట ఉత్సవ పల్లకి గురువారం తెల్లవారుజామున అహెూబిల క్షేత్రం చేరుకుంది. జనవరి 15న అహెూబిలం నుంచి 44 రోజులపాటు పారువేటకు బయలుదేరిన ఎగువ అహెూబిలం ఉత్సవమూర్తి జ్వాలా నరసింహస్వామి, దిగువ అహెూబిల ఉత్సవమూర్తి ప్రహ్లాద వరద స్వామి వార్ల పారువేట పల్లకి రుద్రవరం నుంచి అహెూబిలం రహదారిలో ఉన్న ఇస్కాన్ మందిరం వద్దకు చేరుకుంది. అక్కడ ఇస్కాన్ మందిరం నిర్వాహకులు కేశవ చంద్ర ప్రభుదాస్ ఆధ్వర్యంలో స్వామివారికి మంగళహారతి ఇచ్చారు. అనంతరం అహెూబిలం గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఉత్సవ పలికి కి విద్యుత్ శాఖ డిఈఈ రవికాంత్ చౌదరి, ఏఈ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో భారీ ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం తెలుపుపై ఆసీనులైన అహెూబిలేశ్వరులకు విద్యుత్ ఏడిఈ, ఏఈ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవపల్లకి అహెూబిల ఆలయం చేరుకోగానే ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలన్ స్వామి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో వేదమంత్రాల నడుమ ఉత్సవమూర్తులను అభిషేకించి స్వామివారి ఎదుట సుదర్శన హెూమం నిర్వహించారు. ఉత్సవ పల్లకి అహెూబిలం రావడంతో భక్తులు భారీగా తరలి వచ్చారు. సాయంత్రం ఉత్సవమూర్తి నరసింహస్వామి ఎగువ అహెూబిల క్షేత్రం చేరుకున్నారు. కాగా అహెూబిలేసుని ఉత్సవ పల్లకి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పూజలు సందర్భంగా శ్రీ రంగారావు గోష్టి ఆధ్వర్యంలో భక్తులకు, బోయిలకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు.

ఘనంగా రామలింగేశ్వర స్వామి రథోత్సవం

విశాలాంధ్ర– నందవరం : గురజాలలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. గురువారం రథోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ బివి జయ నాగేశ్వర రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. రతంపై శివపార్వతుల విగ్రహాలను కూర్చోబెట్టి భక్తుల హర్షద్వానాల మధ్య మహా రథోత్సవం ఘనంగా జరిగింది. స్వామివారి రథోత్సవానికి వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ పుల్లయ్య, సిఐ మధుసూదన్ రావు, టీడీపీ సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్, నాగరాజు గౌడ్, వెంకటరామిరెడ్డి, ధర్మపురం గోపాల్, ఖాసిం వలి, గురురాజ్ దేశాయ్, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, డబ్బా ఈరన్న, దావీదు, ఎంపీటీసీ వీరేష్, ఐ టిడిపి వీరేష్, అదిశేషు, పరుశరామ్ రాముడు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కళ్యాణం – భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర – శిరివెళ్ల : మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో శివరాత్రి పర్వదినాన పార్వతి పరమేశ్వరునీ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ రామేశ్వరాలయంలో నిర్వహించిన స్వామివారి కళ్యాణం తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. హాజరైన ప్రతి ఒక్కరికి మండల టీడీపీ కన్వీనర్ కాటం రెడ్డి శ్రీకాంత్ రెడ్డి గురువారం ఉదయం ఆల్పాహారం, మధ్యాహ్నం ఉచిత బోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. గురువారం సాయంత్రం గ్రామంలో పలు కళా సాంస్కృతిక కార్యక్రమాల మధ్య స్వామి వారి గ్రామోత్సవం నిర్వహిస్తామని టీడీపీ నేత శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం తనిఖీ

విశాలాంధ్ర – బనగానపల్లె : బనగానపల్లె మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని జిల్లా పరిషత్ ముఖ్య కార్యాలయం అధికారి జి.నాసర్ రెడ్డి సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం మండలం లోని యాగంటిపల్లె, టంగుటూరు గ్రామంలోని సీపీడబ్ల్యూ స్కీంలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బీవీ రమణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మధుసూదన్ ఏఈ సాయి కృష్ణ, ఏవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాస క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : రంజాన్ మాసం ముస్లీంలకు ఎంతో పవిత్రమైనదని నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాష సిద్ధికి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఇమాముల సంఘం నాయకులు పాల్గొని రంజాన్ ఉపవాస దీక్షల టైం టేబుల్ కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నెల వంక దర్శనంతో రంజాన్ మాసం ప్రారంభమవుతుందని, ఈ ఏడాది మన దేశంలో మార్చి ఒకటి లేదా రెండో తేదీన రంజాన్ ఉపవాస దీక్ష ప్రారంభమవుతుందన్నారు. ఇస్లాం మత ఆచారం ప్రకారం ఉపవాసం ప్రారంభించే ముందు సేహరి, ముగించే ముందు ఇఫ్తార్ నిర్వహిస్తారని, దీని కోసం నంద్యాల ఇమాముల సంఘం ఆధ్వర్యంలో ఉపవాస దీక్షల సమయ సూచిక క్యాలెండర్ ను ఆవిష్కరించామన్నారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇమాముల సంఘం నాయకులు పాల్గొన్నారు.

మంత్రిని సన్మానించిన ఇమామ్‌లు, మౌజన్లు

విశాలాంధ్ర – బనగానపల్లె : రాష్ట్రంలోని మసీదుల లోని ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం కొనసాగిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ గురువారం బనగాన పల్లెలోని మంత్రి క్యాంపు కార్యాల యంలో ముస్లిం మైనార్టీ సోదరులు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలో 5 వేల ఆదాయం లేని మసీదులలోని ఇమామ్‌ల గౌరవ వేతనాన్ని రూ.10వేలు, మౌజన్ల గౌరవ వేతనాన్ని రూ.5 వేల చొప్పున కొనసాగిస్తూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ముస్లిం సోదరులు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గతప్రభుత్వంలో మౌజం, ఇమామ్ లకు నిలిచిపోయిన గౌరవ వేతనం మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామని గత ఎన్నికల్లో హామీ ఇవ్వడంతో నేడు 6 నెలలకు సంబంధించి రూ.45 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బురానుద్దీన్ ఇమామ్‌లు, మౌజంలు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర– దేవనకొండ: స్థానిక శివాలయంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. లింగో ద్భావ అనంతరం గురు వారం తెల్లవారుజామున 2:30 సమయంలో వేద పండితులు పురంధరా చార్యుల ఆధ్వర్యంలో మంత్రోచ్చరణల మధ్య కళ్యాణ వేడుకలు నిర్వహించారు. శివపార్వతులకు పట్టు వస్త్రాలు, తాళిబొట్లు, ముడుపులు భక్తులు సమర్పించు కున్నారు. అనంతరం మంగళహారతులతో స్వామి ఉత్సవ విగ్రహమూర్తులతో పల్లకితో బాజాభజంత్రీలతో భక్తుల సందర్శన భక్తులు ఓం నమఃశివాయ అని జపిస్తూ శివన్మామస్మరణలు, వాయిద్యాలతో గోచరిస్తూ, మంత్రోచ్చరణతో పార్వతీ పరమేశ్వరులను పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం భక్తులకు దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో వైభవంగా కళ్యాణ మహెూత్సవం

విశాలాంధ్ర – క్రిష్ణగిరి : మండలంలోని లక్క సాగరం, చుంచు ఎర్రగుడి గ్రామంలో వెలసిన స్వామి వార్లకు వైభవంగా కళ్యాణం మహెూత్సవం గురు వారం జరిగింది. ఈ సందర్భంగా వివరాల్లోకి వెళితే లక్కసాగరం గ్రామంలో వెలసిన ఉమా మహేశ్వర స్వాముల కళ్యాణం ఆలయ ధర్మకర్తలైన లక్ష్మిరెడ్డి, రామకృష్ణారెడ్డి, భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. అనంతరం అనేకమంది భక్తులతో ప్రభ మహెూత్సవం సాయంకాలం రథోత్సవం జరిగింది. చుంచుఎర్రగుడి గ్రామంలో వెలసిన పార్వతీ పరమేశ్వర కళ్యాణం మంత్రోచ్చారణలతో పెద్దలు మరియు భక్తుల మధ్యలో కళ్యాణ మహెూత్సవం వైభవంగా కొనసాగింది. ఈ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతిని అందజేశారు. గ్రామ నాయకులు శేఖర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, పుల్లయ్య, కత్తి నాగేష్, బొట్టు వెంకటేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఉచిత మందుల పంపిణీ

విశాలాంధ్ర–డోన్ : మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని కొత్త బుగ్గలో డోన్ రెడ్ క్రాస్ అధికార ప్రతినిధి కొచ్చేరి వెంకటేశ్వర్లు, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో డోన్ గురువారం వెలిసిన గంగా గౌరీ సమేత శ్రీ కొత్త బుగ్గ రామలింగేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం భక్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిం దన్నారు. భగవంతుని సేవలో భక్తులు భక్తుల సేవలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనే నినాదంతో సేవలందిస్తున్నామన్నారు. రెడ్ క్రాస్ సభ్యులు మల్కాపురం వెంకటస్వామి, విశ్వనాథ్ ఆచారి, మల్లికార్జున, మేరీ, పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం

విశాలాంధ్ర– హెూళగుంద: మండలంలోని ఇంగళద హాల్‌లో గురు వారం శివపార్వతుల కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. శివ పార్వతుల కళ్యాణ ఉత్సవాన్ని తెల్లవారుజామున 4 గంటలకు పురోహితులు వేదమంత్రాలు చదివి కళ్యాణోత్సవాన్ని జరిపారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివపార్వతుల విగ్రహాలను మేళ తాళాలు, బీరప్ప డోలుతో పురవీధుల గుండా ఊరేగించారు. శివపార్వతులకు భక్తులు, ప్రజలు కొబ్బరికాయ కొట్టి పూజించారు. భక్తులతో ఆలయం కిటకిటలాలింది. కార్య క్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర – చాగలమర్రి : పట్టణంలోని బ్రహ్మంగారి మఠంలో శివరాత్రి పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. స్థానిక ఆలయంలో నిర్వాహకులు పెద్దనరసింహారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 2 వేల మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీఎన్టీయూ ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు, ఆలయ కమిటీ సభ్యులు చిన్ననరసింహారెడ్డి, బాస్కరెడ్డి, నరేష్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భీమిలింగేశ్వర దేవాలయంలో కళ్యాణ మహెూత్సవం

విశాలాంధ్ర– ఆలూరు: స్థానిక కోటవీధిలో వెలిసిన శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవాలయం నందు మహాశివరాత్రి సందర్భంగా శివ పార్వతి కళ్యాణం అనంతరం లింగోద్భావ అభిషేకం జరిగింది. తెల్లవారు జామున శ్రీ భీమలింగేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకం, బిల్వార్చన మహా మంగళహారతి పూజా కార్యక్రమం ఆలూరు గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఆధ్వర్యంలో జరిపారు. శివ పార్వతి కళ్యాణ కార్యక్రమంలో అర్చకులు మల్లికార్జున స్వామి, ఎర్రి స్వామి, నేరణికి వినోద్ స్వామి, సతీష్ స్వామి, హాలహర్వి రాజశేఖర్ స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.